తెలంగాణ రాష్ట్ర విద్యామండలి
ఇంటర్మీడియట్
ప్రథమ సంవత్సరం

గణితశాస్త్రం IB

ప్రాథమిక అభ్యసన దీపిక

Basic Learning Material

విద్యా సంవత్సరం: **2021-2022**

తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం

గణితశాస్త్రం-I

(తెలుగు మీడియం)

ప్రాథమిక అభ్యసన దీపిక

(BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం

2021-2022

Coordinating Committee

Sri Syed Omer Jaleel, IAS
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

Dr. Md. Abdul Khaliq
Controller of Examinations
Telangana State Board of Intermediate Education

Educational Research and Training Wing

Ramana Rao Vudithyala
Reader

Mahendar Kumar Taduri
Assistant Professor

Vasundhara Devi Kanjarla
Assistant Professor

Learning Material Contributors

S.S.R.S RAGHUVEER, M.Sc., PGDCA
Junior Lecturer in Mathematics,
Chitanya Kalasala,
B.N. Reddy Nagar,
HYDERBAD

B. RAJASRI, M.Sc.
Junior Lecturer in Mathematics,
Maharshi Veda Vignan Mahavidyalaya
Junior College,
Begumpet, **HYDERBAD**

B. MRUTYUNJAYA, M.Sc.
Junior Lecturer in Mathematics,
Government Junior College,
PATANCHERU
SANGAREDDY DIST.

M. VIJITH KUMAR, M.Sc. B.Ed.
Junior Lecturer in Mathematics,
Government Junior College,
LUXETTIPET

J. RAVI KIRAN, M.Sc., B.Ed.
Junior Lecturer in Mathematics,
Government Junior College Boys,
NIRMAL

T. SREEDHAR, M.Sc., PGDCA
Junior Lecturer in Mathematics,
Government Junior College (A&C),
KARIMNAGAR

ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు రాబోయే 2021 పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలకు విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.

కమీషనర్ & సెక్రెటరీ

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

CONTENTS

యూనిట్ **2**

అక్షపరివర్తనము

నిర్వచనం: నిరూపకాక్షాల దిశను మార్చకుండా మూలబిందువును ఇచ్చిన బిందువుకు మార్చితే ఏర్పడు పరివర్తనను సమాంతర అక్షపరివర్తన (translation of axis) అందురు.

P(x, y) బిందువు యొక్క మొదటి నిరూపకాలు.

P(x, y) అదే బిందువుకు రూపాంతరము చెందిన తరువాత నిరూపకాలు.

$x = PQ = ON = OL + LN = OL + O'M = h + X = X + h$

$y = PN = PM + MN = Y + O'L = Y + k$

$\therefore\ x = X + h,\ \ y = Y + k \Rightarrow X = x - h,\ \ Y = y - k$

$P(x, y) = (X + h, Y + k)$

$P(X, Y) = (x - h, y - k)$

$(h, k) = (x - X, y - Y)$

వక్రము యొక్క మొదటి సమీకరణము $f(x, y)$

వక్రము యొక్క రూపాంతర సమీకరణము $f(X, Y)$

భ్రమణ పరివర్తనము: మూలబిందువు యొక్క స్థానమును మార్చకుండా నిరూపకాక్షాలను సమాన కోణములతో భ్రమణము చేయిస్తే ఏర్పడు పరివర్తనను భ్రమణ పరివర్తనము (rotation of axes) అందురు.

$$\begin{aligned} x = OL &= OQ - LQ = X\cos\theta - NM \\ &= X\cos\theta - Y\sin\theta. \\ y = PL &= PN + NL = PN + MQ \\ &= PM\cos\theta + OM\sin\theta \\ &= Y\cos\theta + X\sin\theta = X\sin\theta + Y\cos\theta. \end{aligned}$$

$P(x, y) = (X\cos\theta - Y\sin\theta, X\sin\theta + Y\cos\theta)$

θ	X	Y
x	cosθ	–sinθ
x	sinθ	cosθ

స్వల్ప సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

1. మూలబిందువును (4, −5) కు మార్చితే (సమాంతర పరివర్తన ద్వారా) ఈ దిగువ బిందువులకు రూపాంతర నిరూపకములను కనుగొనుము.

సాధన: (i) (0, 3)

x = 0, y = 3 h = 4 k = –5

X = x – h Y = y – k

X = –4 Y = 8 Ans: (4, –8)

(ii) (–2, 4)

x = –2 y = 4 h = 4 k = –5

X = x – h Y = y – k

X = – 4 – 2 =–6 Y = 4 + 5 = 9 Ans: (–6, 9)

(iii) (4, –5)

x = 4 y = –5 h = 4 k = –5

(X, Y) = (x – h, y – k) = (4 – 4, –5(–5)) = (0, 0)

2. మూలబిందువును (2, 3) కు సమాంతర పరివర్తన ద్వారా మార్చితే P బిందువు యొక్క మారిన నిరూపకములను దిగువనీయబడితే, P బిందువు యొక్క అసలు నిరూపకములను కనుగొనుము.

సాధన: (i) (4, 5)

X = 4 Y = 5 h = 2 k = 3

x = X + h y = Y + k

x = 6 Y = 8 Ans: (6, 8)

(ii) (–4, 3)

X = –4 Y = 3 h = 2 k = 3

x = X + h y = Y + k

x = –2 Y = 6 Ans: (–2, 6)

(iii) (0, 0)

X = 0 Y = 0 h = 2 k = 3

x = X + h y = Y + k

x = 2 Y = 3 Ans: (2, 3)

3. (3, 0) బిందువును (2, −3) బిందువుకు రూపాంతరము చేయుటకు మార్చవలసిన బిందువు నిరూపకములను కనుగొనుము.

సాధన: (x, y) = (3, 0) దత్త బిందువు

(X, Y) = (2, –3) రూపాంతర బిందువు

(h, k) = (x – X, y – Y) = (3 – 2, 0 –(–3)) = (1, 3)

4. మూల బిందువును (−1, 2) కు సమాంతర అక్షపరివర్తన ద్వారా మార్చితే ఈ దిగువనీయబడిన సమీకరణములకు రూపాంతర సమీకరణములను కనుగొనుము.

సాధన: (1) $x^2 + y^2 + 2x - 4y + 1 = 0$

$(h, k) = (-1, 2)$

$x = X + h = X - 1 \qquad y = Y + k = Y + 2$

ప్రతిక్షేపించగా $(X-1)^2 + (Y+2)^2 + 2(X-1) - 4(Y+2) + 1 = 0$

సూక్ష్మీకరించగా $X^2 + Y^2 - 4 = 0$ రూపాంతర సమీకరణం.

(2) $2x^2 + y^2 - 4x + 4y = 0$

$x = X + h = X - 1 \qquad y = Y + k = Y + 2$

ప్రతిక్షేపించగా $2(X-1)^2 + (Y+2)^2 - 4(X-1) + 4(Y+2) = 0$

సూక్ష్మీకరించగా $2[X^2 - 2X + 1] + [Y^2 + 4Y + 4] - 4X + 4 + 4Y + 8 = 0$

$2X^2 + Y^2 - 8X + 8Y + 18 = 0$ రూపాంతర సమీకరణం.

5. ఈ దిగువన మార్చబడిన మూలబిందు సరూపకములు మరియు రూపాంతర సమీకరణములు ఈయబడినవి. అశలు వేదముల సమీకరణములను కనుగొనుము.

సాధన: (1) $(3, -4)$, $x^2 + y^2 = 4$

సౌలభ్యము కొరకు దత్త రూపాంతర సమీకరణమును $x^2 + y^2 = 4$ ...... (1) తో

సూచించే మూలబిందువు $(h, k) = (3, -4)$

$X = x - h \qquad Y = y - k$

$X = x - 3 \qquad Y = y + 4$

(1) లో ప్రతిక్షేపించి సూక్ష్మీకరించగా అసలు లేదా మూల సమీకరణము

$x^2 + y^2 - 6x + 8y + 21 = 0$ అగును.

(2) $(-1, 2)$, $x^2 + y^2 + 16 = 0$

మార్చబడిన మూలబిందువు $(h, k) = (-1, 2)$

దత్త రూపాంతర సమీకరణము $x^2 + 2y^2 + 16 = 0$

సౌలభ్యము కొరకు $x^2 + 2y^2 + 16 = 0$ తో సూచించుదుము. ....(1)

$X = x - h = x + 1 \qquad Y = y - k = y - 2$

(1) లో ప్రతిక్షేపించి సూక్ష్మీకరించగా అసలు లేదా మూల సమీకరణము

$x^2 + 2y^2 + 2x - 8y + 25 = 0$ అగును.

6. $4x^2 + 9y^2 - 8x + 36y + 4 = 0$ సమీకరణము యొక్క రూపాంతర సమీకరణములో మొదటి ఘాతపు పదములను లోపింపచేయుటకు మార్చవలసిన మూలబిందువు నిరూపకములను కనుగొనుము.

సాధన: దత్త సమీకరణము $f(x, y) = 4x^2 + 9y^2 - 8x + 36y + 4 = 0$

రూపాంతర సమీకరణము

$$f(x+h, y+k) = f(x, y) = 4(X+h)^2 + 9(Y+k)^2 - 8(X+h) + 36(Y+k) + 4 = 0$$

X, Y పదములు లోపింపచేయుటకు

X గుణకము మరియు Y గుణకములను '0' కు సమానము చేయగా

$8h - 8 = 0 \Rightarrow h = 1$

$18k + 36 = 0 \Rightarrow k = -2$

మార్చవలసిన మూలబిందువు నిరూపకములు $(h, k) = (1, -2)$ లేదా

$\left(\dfrac{hf - bg}{ab - h^2}, \dfrac{gh - af}{ab - h^2}\right)$ సూత్రమును ఉపయోగించవచ్చు.

7. మూలబిందువును (2, 3) బిందువుకు మార్చినపుడు రూపాంతర సమీకరణము $x^2 + 3xy - 2y^2 + 17x - 7y - 11 = 0$ అయితే వక్రము యొక్క అసలు లేదా మూల సమీకరణమును కనుగొనుము.

సాధన: రూపాంతర సమీకరణము $x^2 + 3xy - 2y^2 + 17x - 7y - 11 = 0$

సౌలభ్యము కొరకు $X^2 + 3XY - 2Y^2 + 17X - 7Y - 11 = 0$ అనుకొందాం. …… (1)

$(h, k) = (2, 3)$

$X = x - h = x - 2$ $\quad\quad$ $Y = y - k = y - 3$

(1) లో ప్రతిక్షేపించి సూక్ష్మీకరించగా

$(x-2)^2 + 3(x-2)(y-3) - 2(y-3)^2 + 17(x-2) - 7(y-3) - 11 = 0$

అసలు లేదా మూల సమీకరణము $x^2 + 3xy - 2y^2 + 4x - y - 20 = 0$

అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

1. నిరూపకాక్షాలను 30^0 కోణము భ్రమణము చేయిస్తే ఈ దిగువనీయబడిన బిందువుల మారిన నిరూపకములను వ్రాయుము.

సాధన: (i) (0, 5) $\quad\quad$ $\theta = 30^o$

$$X = x\cos\theta + y\sin\theta = 5\sin 30^o = \frac{5}{2}$$

$$Y = -x\cos\theta + y\cos\theta = 5\cos 30^o = \frac{5\sqrt{3}}{2}$$

$$(X, Y) = \left(\frac{5}{2}, \frac{5\sqrt{3}}{2}\right)$$

(ii) (–2, 4) $\quad\quad$ $\theta = 30^o$

$$X = -2\cos30^o + 4\sin30^o = \frac{-2\sqrt{3}}{2} + \frac{4}{2} = 2 - \sqrt{3}$$

$$Y = -2\sin30^o + 4\cos30^o = \frac{+2}{2} + \frac{4\sqrt{3}}{2} = 2\sqrt{3} + 1$$

$$\left(2 - \sqrt{3}, 2\sqrt{3} - 1\right)$$

(iii) (0, 0) $\quad\quad$ $\theta = 30^o$ $\quad\quad$ గృహము వద్ద ప్రయత్నించుము.

2. నిరూపకాక్షాలను 60^0 కోణము భ్రమణము చేయించినపుడు ఈ దిగువనీయబడిన బిందువుల క్రొత్త నిరూపకములకు అసలు లేదా మూల నిరూపకములను వ్రాయుము.

సాధన: (i) $(X, Y) = (3, 4) \quad \theta = 60^\circ$

$$x = X\cos\theta - Y\sin\theta = 3\cos 60^\circ - 4\sin 60^\circ = \frac{3-4\sqrt{3}}{2}$$

$$y = X\sin\theta + Y\cos\theta = 3\sin 60^\circ + 4\cos 60^\circ = \frac{3\sqrt{3}+4}{2}$$

$$(x, y) = \left(\frac{3-4\sqrt{3}}{2}, \frac{3\sqrt{3}+4}{2}\right)$$

(ii) $(-7, 2) = (X, Y) \quad \theta = 60^\circ$

$$x = X\cos\theta - Y\sin\theta = -7\cos 60^\circ - 2\sin 60^\circ = \frac{-7-2\sqrt{3}}{2}$$

$$y = X\sin\theta + Y\cos\theta = -7\sin 60^\circ + 2\cos 60^\circ = \frac{2-7\sqrt{3}}{2}$$

$$\text{Ans:}\left(\frac{-7-2\sqrt{3}}{2}, \frac{2-7\sqrt{3}}{2}\right)$$

(iii) $(2, 0) = (X, Y) \quad \theta = 60^\circ$

$$x = X\cos\theta - Y\sin\theta = 2\cos 60^\circ - 0\sin 60^\circ = 1$$

$$y = X\sin\theta + Y\cos\theta = 2\sin 60^\circ + 0\cos 60^\circ = \frac{2\sqrt{3}}{2} = \sqrt{3}$$

$$(x, y) = \left(1, \sqrt{3}\right)$$

3. నిరూపకాక్షాలను $\pi/6$ కోణము భ్రమణము చేయించగా $x^2 + 2\sqrt{3}xy - y^2 = 2a^2$ యొక్క రూపాంతర సమీకరణమును కనుగొనుము.

సాధన: $\theta = \pi/6$

$$f(x, y) = x^2 + 2\sqrt{3}xy - y^2 = 2a^2$$

$$x = X\cos\theta - Y\sin\theta = X\cos\frac{\pi}{6} - Y\sin\frac{\pi}{6} = \frac{X\sqrt{3}}{2} - \frac{Y}{2}$$

$$y = X\sin\theta + Y\cos\theta = X\sin\frac{\pi}{6} + Y\cos\frac{\pi}{6} = \frac{X}{2} + \frac{Y\sqrt{3}}{2}$$

రూపాంతర సమీకరణము $= f(X, Y)$

$$(x, y) = \left(\frac{\sqrt{3}X - Y}{2}\right)^2 + 2\sqrt{3}\left(\frac{\sqrt{3}X - Y}{2}\right)\left(\frac{X + Y\sqrt{3}}{2}\right) - \left(\frac{X + Y\sqrt{3}}{2}\right)^2 = 2a^2$$

సూక్ష్మీకరించగా $X^2 - Y^2 = a^2$.

4. నిరూపకాక్షాలను $\pi/4$ కోణము భ్రమణము పరివర్తన చేయించగా $3x^2 + 10xy + 3y^2 = 9$ యొక్క రూపాంతర సమీకరణమును వ్రాయుము.

సాధన: $\theta = \pi/4$

$$f(x, y) = 3x^2 + 10xy + 3y^2 = 9$$

$$x = X\cos\theta - Y\sin\theta = \frac{X - Y}{\sqrt{2}}$$

$$y = X\sin\theta + Y\cos\theta = \frac{X + Y}{\sqrt{2}}$$

ప్రతిక్షేపించి సూక్ష్మీకరించగా $8X^2 - 2Y^2 = 9$ రూపాంతర సమీకరణమవుతుంది.

5. నిరూపకాక్షాలను α కోణము భ్రమణము పరివర్తన చేయగా $x\cos\alpha + y\sin\alpha = p$ యొక్క రూపాంతర సమీకరణమును కనుగొనుము.

సాధన:
$$x = X\cos\alpha - Y\sin\alpha$$
$$y = X\sin\alpha + Y\cos\alpha$$

ప్రతిక్షేపించగా

$$(X\cos\alpha - Y\sin\alpha)\cos\alpha + (X\sin\alpha + Y\cos\alpha)\sin\alpha = p$$

$$X(\cos^2\alpha + \sin^2\alpha) = p$$

$$X = p.$$

6. నిరూపకాక్షాలను 45^0 కోణము భ్రమణము చేయిస్తే రూపాంతర సమీకరణము $17x^2 - 16xy + 17y^2 = 225$ అయినచో వక్రము యొక్క అసలు లేదా మూల సమీకరణమును కనుగొనుము.

సాధన: భ్రమణ కోణము $= \theta = 45^o$

రూపాంతర సమీకరణము సౌలభ్యము కొరకు

$$17X^2 - 16XY + 17Y^2 = 225$$

$$X = x\cos\theta + y\sin\theta \qquad Y = -x\sin\theta + y\cos\theta$$

$$= \frac{x + y}{\sqrt{2}} \qquad = \frac{-x + y}{\sqrt{2}}$$

$25x^2 + 9y^2 = 225$ ంచి సూక్ష్మీకరించగా

$$17\left(\frac{x+y}{\sqrt{2}}\right)^2 - 16\left(\frac{x+y}{\sqrt{2}}\right)\left(\frac{-x+y}{\sqrt{2}}\right) + 17\left(\frac{-x+y}{\sqrt{2}}\right)^2 = 225$$

$$25x^2 + 9y^2 = 225$$

$X(\cos^2\alpha + \sin^2\alpha) = p$ మూల సమీకరణము లేదా అసలు సమీకరణము అవుతుంది.

*****

యూనిట్ 3

సరళరేఖ

అభ్యాసం 2a

గమనిక:

1 X- అక్షం ధనదిశలో అపసవ్యదిశలో L అనే ఊర్ధ్వేతర రేఖ 'θ' కోణం చేస్తే $\tan\theta$ ను ఆ సరళరేఖ వాలు అంటారు.

$$m = \tan\theta$$

2. X- అక్షం, X- అక్షానికి సమాంతర రేఖ వాలు సున్న.

3. Y- అక్షం, Y- అక్షానికి సమాంతర రేఖ వాలు నిర్వచించలేము.

4. $A(x_1, y_1), B(x_2, y_2)$ అనే రెండు బిందువుల ద్వారా పోవు రేఖ వాలు $(m) = \dfrac{y_2 - y_1}{x_2 - x_1}$.

5. L అనే ఒక సరళరేఖ X-అక్షాన్ని A(A, 0) వద్ద, Y-అక్షాన్ని B(0, b) వద్ద ఖండిస్తే a, b లను X-, Y- అంతరఖండాలు అంటారు.

సరళరేఖ వివిధ రూపాలు

6. m వాలుతో, Y-అంతరఖండం C చేసే సరళరేఖ సమీకరణం $y = mx + c$ (వాలు అంతరఖండ రూపం)

7. అంతరఖండ రూపం $\dfrac{x}{a} + \dfrac{y}{b} = 1$

8. **బిందువు–వాలు:** m వాలు కలిగి, (x_1, y_1) బిందువు ద్వారా పోవు సరళరేఖ $y - y_1 = m(x - x_1)$.

9. $A(x_1, y_1), B(x_2, y_2)$ బిందువుల ద్వారా పోవు సరళరేఖ సమీకరణం $y - y_1 = \left(\dfrac{y_2 - y_1}{x_2 - x_1}\right)(x - x_1)$ (రెండు బిందువుల రూపం).

10. $A(x_1, y_1), B(x_2, y_2), C(x_3, y_3)$ మూడు బిందువులు సరేఖీయాలు $\Leftrightarrow \begin{vmatrix} x_1 & y_1 & 1 \\ x_2 & y_2 & 1 \\ x_3 & y_3 & 1 \end{vmatrix} = 0$ (లేదా)

AC వాలు = AB వాలు (లేదా) ΔABC వైశాల్యం = 0.

ప్రశ్నలు

1. $(at_1^2, 2at_1)$ $(at_2^2, 2at_2)$ బిందువుల ద్వారా పోయే సరళరేఖ సమీకరణాన్ని కనుక్కోండి.

సాధన: $A(at_1^2, 2at_1)$, $B(at_2^2, 2at_2)$

$$y - y_1 = \left(\frac{y_2 - y_1}{x_2 - x_1}\right)(x - x_1)$$

$$y - 2at_1 = \left(\frac{2at_2 - 2at_1}{at_2^2 - at_1^2}\right)(x - at_1^2)$$

$$y - 2at_1 = \frac{2a(t_2 - t_1)}{a(t_2^2 - t_1^2)}(x - at_1^2)$$

$$y - 2at_1 = \frac{2(t_2 - t_1)}{(t_2 - t_1)(t_2 + t_1)}(x - at_1^2)$$

$$(t_2 + t_1)(y - 2at_1) = 2(x - at_1^2)$$

$$(t_1 + t_2)y - (t_1 + t_2)2at_1 = 2x - 2at_1^2$$

$$x - 2at_1^2 - (t_1 + t_2)y + (t_1 + t_2)2at_1 = 0$$

$$x - 2at_1 - (t_1 + t_2)y + 2at_1^2 + 2at_1t_2 = 0$$

$$2x - (t_1 + t_2)y + 2at_1t_2 = 0$$

2. (2, 5), (x, 3) బిందువుల గుండా పోయే సరళరేఖ వాలు 2 అయితే x విలువ కనుక్కోండి.

సాధన: A(2, 5), B(x, 3), m = 2

AB వాలు $(m) = \dfrac{y_2 - y_1}{x_2 - x_1} = \dfrac{3 - 5}{x - 2} = 2$

$$-2 = 2(x - 2)$$

$$2x - 4 = -2$$

$$2x = -2 + 4 \Rightarrow 2x = 2 \Rightarrow x = 1.$$

3. (3, 4), (2, 7) బిందువులను కలిపే రేఖ (–1, 4), (0, 6) బిందువులను కలిపే రేఖకు సమాంతరంగా ఉంటే y విలువ కనుక్కోండి.

సాధన: A(3, 4), B(2, 7), C(–1, 4), D(0, 6)

AB వాలు = CD వాలు

$$\frac{7 - y}{2 - 3} = \frac{6 - 4}{0 - (-1)} \Rightarrow \frac{7 - y}{-1} = \frac{2}{1}$$

$$7 - y = -2 \Rightarrow 7 + 2 = y \Rightarrow y = 9.$$

4. ab $\neq$ **6 అయినపుడు (a, 0), (h, k), (0, b) బిందువులు సరేఖీయాలు కావడానికి నియమం కనుక్కోండి.**

సాధన: A(a, 0), B(h, k), C(0, b)

A, B, C లు సరేఖీయాలు $\Leftrightarrow$ AC వాలు = AB వాలు

$$\frac{b-0}{0-a}=\frac{k-0}{h-a}\Rightarrow\frac{-b}{a}=\frac{k}{h-a}$$

$$\Rightarrow -b(h-a)=ak$$

$$\Rightarrow -bh+ab=ak\Rightarrow ak+bh=ab$$

$$\frac{ak}{ab}+\frac{bh}{ab}=\frac{ab}{ab}\Rightarrow\frac{h}{a}+\frac{k}{b}=1$$

5. ధన X- అక్షంతో ధనదిశలో 150° కోణంచేస్తూ (–2, –1) బిందువు గుండా పోయే సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: $\theta = 150^o$, A(–2, –1)

$$m = \tan 150^o = \tan(90+60) = -\cot 60^o = -\frac{1}{\sqrt{3}}$$

వాలు $-\frac{1}{\sqrt{3}}$ కలిగి బిందువు (–2, –1) ద్వారా పోవు రేఖ సమీకరణం

$$y - y_1 = m(x - x_1)$$

$$y+1=\frac{-1}{\sqrt{3}}(x+2)$$

$$\sqrt{3}(y+1)=-(x+2)$$

$$\sqrt{3}y+\sqrt{3}=-(x+2)$$

$$\sqrt{3}(y+1)=-x-2$$

$$x+\sqrt{3}y+2+2+\sqrt{3}=0$$

అభ్యాసం:

(6, 3), (–4, 5) బిందువుల గుండా పోయే రేఖకు (i) సమాంతరంగా, (ii) లంబంగా ఉన్న సరళరేఖల వాలులు కనుక్కోండి.

6. సరళరేఖ ధన X-అక్షం ధనదిశతో చేసే కోణం 60°, దాని X-అంతరఖండం 3 గా గల సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: $\theta = 60^o$, C = 3, m = $\tan 60^o = \sqrt{3}$

$\therefore$ కావలసిన సరళరేఖ సమీకరణం y = mx + c.

$$y=\sqrt{3}x+3$$

$$\Rightarrow \sqrt{3}x-y+3=0$$

7. మూలబిందువు గుండాపోతూ నిరూపక అక్షాలతో సమాన కోణాలు చేసే సరళరేఖ సమీకరణాలు కనుక్కోండి.

సాధన: O(0, 0)

నిరూపక అక్షాలతో సమాన కోణాలు

అనగా $\theta = 45^o, 135^o$.

$m = \tan 45^o$ లేదా $\tan 135^o$

$m = 1$ లేదా $\tan 135^o = \tan(180^o - 45^o) = -\tan 45^o = -1$

$m = \pm 1$

$\therefore$ మూలబిందువు గుండా పోతూ వాలు ± 1 గా గల సరళరేఖ సమీకరణం

$(y-0) = \pm 1(x-0)$

$y = \pm 1$

$x + y = 0$ లేదా $x - y = 0$

8. బిందువు (2, 3) గుండాపోతూ నిరూపక అక్షాలతో చేసే శూన్యేతర అంతరఖండాల మొత్తం సున్న అయ్యే సరళ రేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: అంతరఖండాల మొత్తం = సున్న, A(2, 3)

$a + b = 0 \Rightarrow a = -b$

అంతరఖండ రూపంలో సరళరేఖ సమీకరణం

$$\frac{x}{a}+\frac{y}{b}=1 \Rightarrow \frac{x}{a}+\frac{y}{-a}=1$$

$$\Rightarrow \frac{x-y}{a}=1 \Rightarrow x-y=a \qquad .....(1)$$

కాని ఇది A(2, 3) గుండా పోతుంది.

$2 - 3 = a \Rightarrow a = -1$

కావలసిన సరళరేఖ సమీకరణం (1) నుండి

$x - y = -1$

$x - y + 1 = 0$

9. (–4, 5) బిందువుగుండాపోతూ నిరూపక అక్షాలతో సమాన శూన్యేతర అంతరఖండాలు చేసే సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: A = (–4, 5)

దత్తాంశం ప్రకారం a = b

అంతరఖండ రూపంలో సరళరేఖ సమీకరణం

$$\frac{x}{a}+\frac{y}{b}=1 \Rightarrow \frac{x}{a}+\frac{y}{a}=1$$

$$\Rightarrow \frac{x+y}{a}=1 \Rightarrow x+y=a \qquad .....(1)$$

కాని ఇది A(–4, 5) గుండా పోతుంది.

$-4 + 3 = a \Rightarrow a = 1$

కావలసిన సరళరేఖ సమీకరణం (1) నుండి

$x + y = 1$

$x + y - 1 = 0$

10. A(–1, 3) బిందువుగుండాపోతూ B(2, –5), C(4, 6) బిందువుల గుండా పోయే సరళరేఖకు (i) సమాంతరంగా, (ii) లంబంగా ఉండే సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: A(–1, 3), B(2, –5), C(4, 6)

BC వాలు $\dfrac{y_2 - y_1}{x_2 - x_1} = \dfrac{6-(-5)}{4-2} = \dfrac{6+5}{2} = \dfrac{11}{2}$

(i) BC రేఖకు సమాంతర రేఖ వాలు $= \dfrac{11}{2}$

వాలు $\dfrac{11}{2}$ గా కలిగి బిందువు A(–1, 3) గుండా పోవు

$$y - 3 = \frac{11}{2}(x-(-1)$$

$$2(y-3) = 11(x+1)$$

$$2y - 6 = 11x + 11$$

$$11x - 2y + 17 = 0$$

(ii) BC రేఖకు లంబంగా ఉండే రేఖ వాలు $= \dfrac{-1}{m}$

$$= -\frac{1}{\left(\frac{11}{2}\right)} = \frac{-2}{11}$$

వాలు $\dfrac{-2}{11}$ గా కలిగి బిందువు A ద్వారా పోవు సరళరేఖ సమీకరణం

$$y - 3 = \frac{-2}{11}(x-(-1)$$

$$11(y-3) = -2(x+1)$$

$$11y - 33 = -2x - 2$$

$$2x + 11y - 31 = 0$$

అభ్యాసం 2b

గమనిక:

1 ఒక సరళరేఖ మూలబిందువు నుంచి P దూరంలో ఉండి, మూలబిందువు నుంచి దానికి గీసిన అభిలంబ కిరణం ధన X-అక్షంతో అపసవ్యదిశలో α కోణం చేస్తే, ఆ సరళరేఖ సమీకరణం

$$x\cos\alpha + y\sin\alpha = P$$

2. (x_1, y_1) బిందువు గుండాపోతూ ధన, X-అక్షంతో అపసవ్యదిశలో θ కోణం చేసే సరళరేఖ సమీకరణం

$(x - x_1) : \cos\theta = (y - y_1) : \sin\theta$

3. $\dfrac{x - x_1}{\cos\theta} = \dfrac{y - y_1}{\sin\theta}$ అనుకుంటే

$x = x_1 + r\cos\theta,\ y = y_1 + r\sin\theta$ ని పరామితీయ సమీకరణం అంటారు. ఇక్కడ $|r|$ అనేది సరళరేఖ మీద (x, y) బిందువు నుంచి (x_1, y_1) బిందువు వరకు గల దూరాన్ని సూచిస్తుంది.

4. $ax + by + c = 0$ ని సరళరేఖ సాధారణ రూపం అంటారు.

వాలు $(m) = \dfrac{-a}{b}$

ప్రశ్నలు

1. $x + y + 1 = 0$ సమీకరణాన్ని అభిలంబరూపంలోకి మార్చండి.

సాధన: $x + y + 1 = 0$

$ax + by + c = 0$ యొక్క అభిలంబరూపం

$$\frac{-ax}{\sqrt{a^2+b^2}} + \frac{-(b)y}{\sqrt{a^2+b^2}} = \frac{c}{\sqrt{a^2+b^2}}$$ ఇక్కడ $c > 0$

$\sqrt{a^2+b^2} = \sqrt{(1)^2+(1)^2} = \sqrt{1+1} = \sqrt{2}$ చే భాగించగా

$$\frac{x}{\sqrt{2}} + \frac{y}{\sqrt{2}} + \frac{1}{\sqrt{2}} = 0$$

$$\left(\frac{-1}{\sqrt{2}}\right)x + \left(\frac{-1}{\sqrt{2}}\right)y = \frac{1}{\sqrt{2}} \qquad \ldots\ldots(1)$$

దీనిని $x\cos\alpha + y\sin\alpha = P$ తో పోల్చగా

$$\cos\alpha = \frac{-1}{\sqrt{2}},\ \sin\alpha = \frac{-1}{\sqrt{2}},\ P = \frac{1}{\sqrt{2}}$$

$$\Rightarrow \alpha = \frac{5\pi}{4}$$

∴ కావలసిన సరళరేఖ సమీకరణం

$$x\cos\left(\frac{5\pi}{4}\right)+y\sin\left(\frac{5\pi}{4}\right)=\frac{1}{\sqrt{2}}$$

2. $4x - 3y + 12 = 0$ సమీకరణాన్ని (a) వాలు అంతరఖండ రూపం, (b) అంతరఖండ రూపం, (c) అభిలంబరూపంలోకి మార్చండి.

సాధన: $L = 4x - 3y + 12 = 0$

(a) వాలు అంతరఖండ రూపం $y = mx + c = 0$

$$\Rightarrow 4x+12=3y$$

$$y=\frac{4x+12}{3}$$

$$y=\left(\frac{4}{3}\right)x+4$$

$$\Rightarrow m=\frac{4}{3},\ c=4$$

(b) అంతరఖండ రూపం $\frac{x}{a}+\frac{y}{b}=1$

$$\Rightarrow 4x-3y+12=0$$

$$-4x+3y=12$$

$$\frac{-4x}{12}+\frac{3y}{12}=\frac{12}{12}$$

$$\frac{x}{(-3)}+\frac{y}{(4)}=1$$

$$\Rightarrow a=-3,\ b=4$$

(c) అభిలంబ రూపం $(x\cos\alpha+y\sin\alpha=\mathrm{P})$

$$4x-3y+12=0$$

$$-4x+3y=12$$

$\sqrt{a^2+b^2}=\sqrt{(-4)^2+(3)^2}=\sqrt{16+9}=5$ చే భాగించగా

$$\frac{-4x}{5}+\frac{3y}{5}=\frac{12}{5}$$

$$\cos\alpha=\frac{-4}{5},\ \sin\alpha=\frac{3}{5},\ \mathrm{P}=\frac{12}{5}$$

3. $\sqrt{3}x + y = 4$ **సమీకరణాన్ని (a) వాలు అంతరఖండ రూపం, (b) అంతరఖండ రూపం, (c) అభిలంబరూపంలోకి మార్చండి.**

సాధన: L = $\sqrt{3}x + y = 4$

(a) వాలు అంతరఖండ రూపం $y = mx + c = 0$

$$\sqrt{3}x + y = 4$$

$$\Rightarrow y = -\sqrt{3}x + 4$$

$$\Rightarrow m = \sqrt{-3},\ c = 4$$

(b) అంతరఖండ రూపం $\frac{x}{a} + \frac{y}{b} = 1$

$$\sqrt{3}x + y = 4$$

$$\Rightarrow \frac{\sqrt{3}}{4}x + \frac{y}{4} = \frac{4}{4}$$

$$\frac{x}{\left(4/\sqrt{3}\right)} + \frac{y}{(4)} = 1$$

$$\Rightarrow a = \frac{4}{\sqrt{3}},\ b = 4$$

(c) అభిలంబ రూపం $(x\cos\alpha + y\sin\alpha = \mathrm{P})$

$$\sqrt{3}x + y = 4$$

$\sqrt{a^2 + b^2} = \sqrt{(\sqrt{3})^2 + (1)^2} = \sqrt{3+1} = 2$ చే భాగించగా

$$\frac{\sqrt{3}x}{2} + \frac{y}{2} = \frac{4}{2}$$

$$2\left(\frac{\sqrt{3}}{2}\right) + y\left(\frac{1}{2}\right) = 2$$

$$\cos\alpha = \frac{\sqrt{3}}{2},\ \sin\alpha = \frac{1}{2},\ \mathrm{P} = 2$$

$$\Rightarrow \alpha = 30^{\circ} = \frac{\pi}{6}$$

$$\therefore x\cos\frac{\pi}{6} + y\sin\frac{\pi}{6} = 2$$

4. రేఖ $y=\sqrt{3}x$ కు సమాంతరంగా ఉంటూ **Q(2, 3)** గుండా పోయే ఒక సరళరేఖ $2x+4y-27=0$ రేఖను **P** వద్ద ఖండిస్తుంది. **PQ** దూరాన్ని కనుక్కోండి.

సాధన: $y=\sqrt{3}x$ ....(1) $\quad 2x+4y-27=0$ ....(2)

(1) కి సమాంతర రేఖవాలు కూడా $\sqrt{3}$ అవుతుంది.

$m=\sqrt{3}=\tan 60^{\circ} \Rightarrow \theta=60^{\circ}$

$\theta=60^{\circ}$ మరియు Q(2, 3)

$P=(x,y)=(x_1+r\cos\theta,\ y_1+r\sin\theta)$

$P=(2+r\cos\theta,\ 3+r\sin\theta)$

$$=\left(2+r\left(\frac{1}{2}\right),\ 3+r\left(\frac{\sqrt{3}}{2}\right)\right)$$

$$=\left(2+\frac{r}{2},\ 3+\frac{\sqrt{3}r}{2}\right)$$

కాని ఇది (2) గుండా పోతుంది.

$$2\left(2+\frac{r}{2}\right)+4\left(3+\frac{\sqrt{3}r}{2}\right)-27=0$$

$$2\left(\frac{4+r}{2}\right)+4\left(\frac{6+\sqrt{3}r}{2}\right)=27$$

$$4+r+12+2\sqrt{3}r=27$$

$$(2\sqrt{3}r+1)r=11$$

$$\Rightarrow r=\frac{11}{2\sqrt{3}+1}=\frac{11}{2\sqrt{3}+1}\times\frac{2\sqrt{3}-1}{2\sqrt{3}-1}=\frac{11(2\sqrt{3}-1)}{12-1}$$

$$\Rightarrow r=\frac{11(2\sqrt{3}-1)}{11}=2\sqrt{3}-1$$

$$\therefore PQ=|r|=2\sqrt{3}-1$$

5. $x=0,\ y=0,\ 3x+4y=a\,(a>0)$ సరళరేఖలతో ఏర్పడే త్రిభుజ వైశాల్యం **6** అయితే, a విలువ కనుక్కోండి.

సాధన: $3x+4y=a$

$$\frac{3x}{a}+\frac{4y}{a}=\frac{a}{a} \Rightarrow \frac{x}{\left(\frac{a}{3}\right)}+\frac{y}{\left(\frac{a}{4}\right)}=1 \qquad \text{.......... (1)}$$

నిరూపక అక్షాలతో, $\frac{x}{a}+\frac{y}{b}=1$ రేఖతో ఏర్పడి త్రిభుజ వైశాల్యం $\Delta=\frac{1}{2}|ab|$

$$\therefore\ \Delta=\frac{1}{2}\left|\frac{a}{3}\times\frac{a}{4}\right|=6\Rightarrow\frac{a^2}{12}=12$$

$$\Rightarrow a^2=144\Rightarrow a=\sqrt{144}$$

$\therefore\ a=12.$

6. $\boldsymbol{\frac{x}{a}+\frac{y}{b}=1}$ **సమీకరణాన్ని $a>0, b>0$ అభిలంబరూపంలోకి రూపాంతరం చేయండి. ఆ రేఖకు మూలబిందువు నుంచి లంబదూరం P అయితే $\frac{1}{p^2}=\frac{1}{a^2}+\frac{1}{b^2}$ అని చూపండి.**

సాధన: $\frac{x}{a}+\frac{y}{b}=1$

$\sqrt{a^2+b^2}=\sqrt{\left(\frac{1}{a}\right)^2+\left(\frac{1}{b}\right)^2}$ చే భాగించగా

$$\frac{\left(x/a\right)}{\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}}+\frac{\left(y/b\right)}{\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}}=\frac{1}{\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}}$$

$$x\left(\frac{1}{a\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}}\right)+y\left(\frac{1}{b\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}}\right)=\frac{1}{\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}}$$

దత్తాంశం ప్రకారం $\mathrm{P}=\frac{1}{\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}}\Rightarrow\frac{1}{\mathrm{P}}=\sqrt{\frac{1}{a^2}+\frac{1}{b^2}}$

ఇరువైపులా వర్గంచేయగా

$$\frac{1}{\mathrm{P}^2}=\frac{1}{a^2}+\frac{1}{b^2}$$

7. **సరళరేఖ నిరూపక అక్షాలతో చేసే అంతరఖండాలు a, b. మూలబిందువు స్థిరంగా ఉంచి అక్షాలను ఒక్క దత్తకోణం గుండా తిప్పినప్పుడు ఆ రేఖ L నూతన అక్షాలతో చేసే అంతరఖండాలు p, q అయితే $\frac{1}{a^2}+\frac{1}{b^2}=\frac{1}{p^2}+\frac{1}{q^2}$ అని చూపండి.**

సాధన: అంతరఖండ రూపంలో సరళరేఖ సమీకరణం $\frac{x}{a}+\frac{y}{b}=1$ ....(1)

అక్షాల భ్రమణ కోణం θ అనుకొనుము.

$x = x'\cos\theta - y'\sin\theta,\ \ y = x'\sin\theta + y'\cos\theta$

$\therefore$ (1) యొక్క నూతన అక్షాలు

$$\frac{x'\cos\theta - y'\sin\theta}{a} + \frac{x'\sin\theta + y'\cos\theta}{b} = 1$$

$$\frac{b(x'\cos\theta - y'\sin\theta) + a(x'\sin\theta + y'\cos\theta)}{ab} = 1$$

$$\frac{bx'\cos\theta - by'\sin\theta + ax'\sin\theta + ay'\cos\theta}{ab} = 1$$

$$\frac{\left(a\sin\theta + b\cos\theta\right)x'}{ab}\frac{(a\cos\theta - b\sin\theta)y'}{ab} = 1$$

$$\frac{x'}{\left(\frac{ab}{a\sin\theta + b\cos\theta}\right)}\frac{y'}{\left(\frac{ab}{a\cos\theta - b\sin\theta}\right)} = 1 \qquad \text{........(2)}$$

దత్తాంశం ప్రకారం

$$p = \frac{ab}{a\sin\theta + b\cos\theta},\ q = \frac{ab}{(a\cos\theta - b\sin\theta)}$$

$$\frac{1}{p^2} + \frac{1}{q^2} = \left(\frac{1}{p}\right)^2 + \left(\frac{1}{q}\right)^2$$

$$= \left(\frac{a\sin\theta + b\cos\theta}{ab}\right)^2 + \left(\frac{a\cos\theta - b\sin\theta}{ab}\right)^2$$

$$= \frac{a^2\sin^2\theta + b^2\cos\theta + 2ab\sin\theta\cos\theta + a^2\cos^2\theta + b^2\sin^2\theta - 2ab\cos\theta\sin\theta}{(ab)^2}$$

$$= \frac{a^2(\sin^2\theta + \cos^2\theta) + b^2(\sin^2\theta + \cos^2\theta)}{a^2b^2} = \frac{a^2(1) + b^2(1)}{a^2b^2}$$

$$= \frac{a^2}{a^2b^2} + \frac{b^2}{a^2b^2} = \frac{1}{b^2} + \frac{1}{a^2}$$

$$\therefore\ \frac{1}{p^2} + \frac{1}{q^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$$

అభ్యాసం 3c

గమనిక:

1 $L_1 = a_1x + b_1y + c_1 = 0,\ L_2 = a_2x + b_2y + c_2 = 0$ అయిన L_1, L_2 ల ఖండన బిందువు

$$\left(\frac{b_1c_1 - b_2c_1}{a_1b_2 - a_2b_1}, \frac{c_1a_2 - c_2a_1}{a_1b_2 - a_2b_1}\right)$$

2. $L = ax + by + c = 0,\ A(x_1, y_1),\ B(x_2, y_2)$ బిందువులు అయితే $L_{11} = ax_1 + by_1 + c_1 = 0,$ $L_{22} = ax_2 + by_2 + c_2 = 0$ గా సూచిస్తే

(a) L_1, L_2 లకు ఒకే గుర్తులుంటే $L = 0$ కి A, B లు ఒకే వైపున ఉంటాయి.

(b) L_{11}, L_{22} లకు ఒకే గుర్తులుంటే A, B లు $L = 0$ కి చెరో వైపున ఉంటాయి.

3. (a) $\overline{AB}$ రేఖాఖండాన్ని X-అక్షం విభజించు నిష్పత్తి $= -y_1 : y_2$

(a) $\overline{AB}$ రేఖాఖండాన్ని Y-అక్షం విభజించు నిష్పత్తి $= -x_1 : x_2$

4. $L_1 = 0, L_2 = 0, L_3 = 0$ లు అనుషక్త రేఖలు $\Leftrightarrow \begin{vmatrix} a_1 & b_1 & c_1 \\ a_2 & b_2 & c_2 \\ a_3 & b_3 & c_3 \end{vmatrix} = 0$ లేదా

$$a_1(b_2c_3 - b_3c_2) + b_1(c_2a_3 - c_3a_2) + c_1(a_2b_3 - a_3b_2) = 0$$

ప్రశ్నలు

1. (0, 0), (–2, 1) బిందువులను కలుపు రేఖాఖండాన్ని $2x + 3y = 5$ సరళరేఖ విభజించు నిష్పత్తి కనుక్కోండి. ఆ బిందువులు సరళరేఖకు ఒకే వైపున ఉన్నాయా, చెరోవైపున ఉన్నాయా తెలపండి.

సాధన: $L \equiv 2x + 3y = 5,\ A(0, 0), B(-2, 1)$

$L_{11} \equiv 2(0) + 3(0) = 5$

$L_{11} = -5 < 0$

$L_{22} \equiv 2(-2) + 3(1) - 5 = -4 + 3 - 5 = -6$

$L_{22} = -6 < 0$

$\overline{AB}$ రేఖాఖండాన్ని $L = 0$ రేఖ విభజించు నిష్పత్తి $= -L_1 : L_2$

నిష్పత్తి = $-(-5) : (-6) = -5:6$

$L_{11} < 0, L_{22} < 0$ కనుక L_{11}, L_{22} లు ఒకే గుర్తులు కలిగి ఉన్నాయి.

$\therefore$ A, B లు $L = 0$ కి ఒకేవైపున ఉన్నాయి.

2. $2x - 3y + k = 0, 3x - 4y - 13 = 0, 8x - 11y - 33 = 0$ రేఖలు అనుషక్తాలు అయితే k విలువ కనుక్కోండి.

సాధన: $L_1 \equiv 2x - 3y + k = 0,\ L_2 \equiv 3x - 4y - 13 = 0, L_3 \equiv 8x - 11y - 33 = 0$

L_1, L_2, L_3 లు అనుషక్తాలు.

$$\Rightarrow \begin{vmatrix} 2 & -3 & k \\ 3 & -4 & -13 \\ 8 & -11 & -33 \end{vmatrix} = 0$$

$2(132 - 143) + 3(-99 + 104) + k(-33 + 32) = 0$

$2(-11) + 3(5) + k(-1) = 0$

$\therefore\ k = -7.$

3. నిరూపక అక్షాలతోను, ఒక సరళరేఖతోను మొదటి పాదంలో ఏర్పడిన త్రిభుజ వైశాల్యం 24 చ॥ యూనిట్లు. ఆ సరళరేఖ (3, 4) బిందువు గుండా పోతుంటే దాని సమీకరణం కనుక్కోండి.

సాధన: నిరూపక అక్షాలు $x = 0, y = 0$, A(3, 4)

అంతరఖండరూపంలో సరళరేఖ $\dfrac{x}{a} + \dfrac{y}{b} = 1$ ....(1)

నిరూపక అక్షాలు, (1) తో ఏర్పడిన త్రిభుజ వైశాల్యం = 24 చ.యూ.

$\dfrac{1}{2}|ab|24 \Rightarrow ab = 48 \Rightarrow b = \dfrac{48}{a}$ ....(2)

కాని సమీకరణం (1), A గుండా పోతుంది.

$\dfrac{3}{a} + \dfrac{4}{b} = 1 \Rightarrow \dfrac{3}{a} + \dfrac{4}{\left(\dfrac{48}{a}\right)} = 1$ ((2) నుండి)

$$\Rightarrow \frac{3}{a} + \frac{4a}{48} = 1 \Rightarrow \frac{36 + a^2}{12a} = 1$$

$$\Rightarrow 36 + a^2 = 129$$

$$\Rightarrow a^2 - 129 + 36 = 0$$

$$\Rightarrow (a - 6)^2 = 0$$

$\therefore\ a = 6.$

(2) నుండి $b = \dfrac{48}{6} = 8$

$\therefore$ కావలసిన సరళరేఖ సమీకరణం (1) నుండి

$\dfrac{x}{6} + \dfrac{y}{8} = 1 \Rightarrow \dfrac{4x + 3y}{24} = 1$

$4x + 3y = 24$

$4x + 3y - 24 = 0.$

4. **$3a + 2b + 4c = 0$ అయితే $ax + by + c = 0$ సమీకరణం ఒక అనుషక్త రేఖల కుటుంబాన్ని సూచిస్తుందని చూపండి. అనుషక్త బిందువును కనుక్కోండి.**

సాధన: $3a + 2b + 4c = 0$

4 చే భాగించగా ($\because$ c గుణకం)

నిరూపక అక్షాలు, (1) తో ఏర్పడిన త్రిభుజ వైశాల్యం = 24 చ.యూ.

$$\frac{3a}{4}+\frac{2b}{4}+\frac{4c}{4}=0$$

$$a\left(\frac{3}{4}\right)+b\left(\frac{1}{2}\right)+c=0 \quad ....(1)$$

$\therefore$ $ax + by + c = 0$ సమీకరణం ద్వారా వచ్చే సరళరేఖల కుటుంబంలో ప్రతిరేఖ స్థిరబిందువు $\left(\frac{3}{4}, \frac{1}{2}\right)$ గుండా పోతుంది.

కాబట్టి a, b, c లు పరామితీయ విలువలకు $ax + by + c = 0$ ద్వారా వచ్చే రేఖల సమితి అనుషక్త రేఖల కుటుంబం అవుతుంది.

$\therefore$ అనుషక్త బిందువు $\left(\frac{3}{4}, \frac{1}{2}\right)$ అవుతుంది.

5. **$(-5, 6), (3, 2)$ బిందువుల నుంచి సమాన దూరంలో ఉంటూ, $3x + y + 4 = 0$ సరళరేఖపై ఉన్న బిందువును కనుక్కోండి.**

సాధన: $A(-5, 6), B(3, 2), \; L \equiv 3x + y + 4 = 0$

A, B లకు సమాన దూరంలో గల బిందువు $P(a, b)$ అనుకొనుము.

$AP = BP$

$$\sqrt{(a+5)^2+(b-6)^2}=\sqrt{(a-3)^2+(b-2)^2}$$

ఇరువైపులా వర్గం చేయగా

$$a^2 + 25 + 10a + b^2 + 36 - 12b = a^2 + 9 - 6a + b^2 + 4 - 4b$$

$$10a - 12b + 61 + 6a + 4b - 13 = 0$$

$$16a - 8b + 48 = 0$$

$$2a - b + 6 = 0 \; (\because 8 \text{ చే భాగించగా}) \quad ....(1)$$

కాని P బిందువు $L = 0$ పై ఉంది.

$$3a + b + 4 = 0 \quad ....(2)$$

(1) + (2) చేయగా

$2a - b + 4 = 0$

$\underline{3a + b + 4 = 0}$

$5a + 10 = 0 \Rightarrow 5a = -10$

$\therefore a = -2$

(1) నుండి $2(-2) - b + 6 = 20 \Rightarrow -4 + 6 = b$

$\therefore b = 2$

$\therefore$ కావలసిన బిందువు $P = (-2, 2)$.

6. ఒక సరళరేఖ P(3, 4) గుండాపోతూ X-అక్షం ధనదిశతో 60^o కోణం చేస్తుంది. P నుంచి 5 యూనిట్ల దూరంలో ఆ రేఖపై ఉన్న బిందువుల నిరూపకాలు కనుక్కోండి.

సాధన: $P(3, 4)$, $r = 5$, $\theta = 60^o$

పరామితీయ రూపంలో సరళరేఖ సమీకరణం

$(x, y) = (x_1 \pm r\cos\theta,\ y_1 \pm r\sin\theta)$

P ద్వారా పోవు రేఖపై 5 యూనిట్ల దూరంలో గల బిందువులు

$(x, y) = (3 \pm 5\cos60^o,\ 4 \pm 5\sin60^o)$

$$= \left[3 \pm 5\left(\frac{1}{2}\right), 4 \pm 5\left(\frac{\sqrt{3}}{2}\right)\right]$$

$$= \left[\frac{6 \pm 5}{2}, \frac{8 \pm 5\sqrt{3}}{2}\right]$$

$$= \left(\frac{6+5}{2}, \frac{8+5\sqrt{3}}{2}\right), \left(\frac{6-5}{2}, \frac{8-5\sqrt{3}}{2}\right)$$

$\therefore$ కావలసిన బిందువు $= \left(\frac{11}{2}, \frac{8+5\sqrt{3}}{2}\right), \left(\frac{1}{2}, \frac{8-5\sqrt{3}}{2}\right)$

7. ఒక సరళరేఖ $Q(\sqrt{3}, 2)$ గుండాపోతూ X-అక్షం ధనదిశతో $\pi/6$ కోణం చేస్తుంది. ఆ సరళరేఖ $\sqrt{3}x - 4y + 8 = 0$ ను P వద్ద ఖండిస్తుంది. అయితే PQ దూరం కనుక్కోండి.

సాధన: $\sqrt{3}x - 4y + 8 = 0$ .....(1)

$$Q(\sqrt{3}, 2),\quad \theta = \frac{\pi}{6} = \frac{180}{6} = 30 \Rightarrow m = \tan 30^o = \frac{1}{\sqrt{3}}$$

వాలు $\frac{1}{\sqrt{3}}$ కలిగి Q ద్వారా పోవు సరళరేఖ సమీకరణం

$y-2=\frac{1}{\sqrt{3}}\left(x-\sqrt{3}\right)$

$\sqrt{3}(y-2)=1\left(x-\sqrt{3}\right)$

$\sqrt{3}y-2\sqrt{3}=x-\sqrt{3}$

$x-\sqrt{3}y+\sqrt{3}=0$ ....(2)

(1), (2) ల ఖండన బిందువు P కొరకు (1) $-\sqrt{3}$(2) చేయగా

$$\begin{array}{l} \sqrt{3}x-4y+8=0 \\ \sqrt{3}x-3y+3=0 \\ \hline \quad -y+5=0 \Rightarrow y=5. \end{array}$$

(1) నుండి $\sqrt{3}x-4(5)+8=0 \Rightarrow \sqrt{3}x=12 \Rightarrow x=\frac{12}{\sqrt{3}}$

$x=\frac{4\times 3}{\sqrt{3}}=\frac{4\times\sqrt{3}\times\sqrt{3}}{\sqrt{3}}=4\sqrt{3}$

$\mathrm{P}=\left(4\sqrt{3},\ 5\right)$

$\therefore \mathrm{PQ}=\sqrt{\left(\sqrt{3}-4\sqrt{3}\right)^2+(2-5)^2}$

$=\sqrt{\left(-3\sqrt{3}\right)^2+(-3)^2}=\sqrt{9(3)+9}=\sqrt{36}$

$\therefore$ PQ = 6.

అభ్యాసం 3d

గమనిక:

1. $\mathrm{L}_1=0,\ \mathrm{L}_2=0$ సూచించే సరళరేఖల మధ్యకోణం $\theta=\cos^{-1}\left(\left|\frac{a_1a_2+b_1b_2}{\sqrt{\left(a_1^2+b_1^2\right)\left(a_2^2+b_2^2\right)}}\right|\right)$

2. $\mathrm{L}_1\perp\mathrm{L}_2$ అయిన $\Leftrightarrow a_1a_2+b_1b_2=0$ లేదా $m_1, m_2=-1$

3. $\mathrm{L}\equiv ax+by+c=0$ సరళరేఖకు $\mathrm{P}(x_1,\ y_1)$ బిందువు నుంచి లంబదూరం $(d)=\left|\frac{ax_1+by_1+c}{\sqrt{a^2+b^2}}\right|$

4. $ax+by+c_1=0,\ ax+by+c_2=0$ సమాంతర రేఖల మధ్యదూరం $=\left|\frac{c_1-c_2}{\sqrt{a^2+b^2}}\right|$

ప్రశ్నలు

1. $4x - y + 7 = 0$, $kx - 5y - 9 = 0$ సరళరేఖల మధ్యకోణం 45^o అయితే k విలువ కనుక్కోండి.

సాధన: $L_1 \equiv 4x - y + 7 = 0,\ L_2 \equiv kx - 5y - 9 = 0,\ \theta = 45^o$

$$\cos\theta = \frac{a_1a_2 + b_1b_2}{\sqrt{\left(a_1^2 + b_1^2\right)\left(a_2^2 + b_2^2\right)}}$$

$$\cos 45^o = \left|\frac{4k + (-)(-5)}{\sqrt{\left(4^2 + (-1)^2\right)\left(k^2 + (-5)^2\right)}}\right|$$

$$\frac{1}{\sqrt{2}} = \frac{4k + 5}{\sqrt{(16+1)\left(k^2 + 25\right)}}$$

$$\frac{1}{2} = \frac{16k^2 + 25 + 40k}{17(k^2 + 25)}$$

$$17k^2 + 425 = 32k^2 + 50 + 80k$$

$$15k^2 + 80k - 375 = 0$$

$$3k^2 + 16k - 75 = 0$$

$$3k^2 + 25k - 9k - 75 = 0$$

$$k(3k + 25) - 3(3k + 25) = 0$$

$$(3k + 25)(k - 3) = 0$$

$3k + 25 = 0$ లేదా $k - 3 = 0$

$3k = -25$ లేదా $k = 3$

$\therefore\ k = 3$ లేదా $\dfrac{-25}{3}$

2. $y - 3kx + 4 = 0$, $(2k - 1)x - (8k - 1)y - 6 = 0$ సరళరేఖలు లంబంగా ఉంటే k విలువ కనుక్కోండి.

సాధన: $L_1 \equiv y - 3kx + 4 = 0 \Rightarrow L_1 \equiv 3kx - y - 4 = 0$ .... (1)

$L_2 \equiv (2k - 1)x - (8k - 1)y - 6 = 0$ .... (2)

$$L_1 \perp L_2 \Leftrightarrow a_1a_2 + b_1b_2 = 0$$

$$3k(2k - 1) + (-1)[-(8k - 1)] = 0$$

$$6k^2 - 3k + 8k - 1 = 0$$

$$6k^2 + 5k - 1 = 0$$

$$6k^2 + 6k - k - 1 = 0$$

$6k(k+1)-1(k+1)=0$

$(k+1)(6k-1)=0$

$k+1=0$ లేదా $6k-1=0$

$k=-1$ లేదా $k=\dfrac{1}{6}$

3. $5x-2y+4=0$ సరళరేఖ మీదికి $(-2, -3)$ బిందువు నుంచి లంబదూరాన్ని కనుక్కోండి.

సాధన: $L \equiv 5x-2y+4=0,\quad P(-2,-3)$

$$(d)=\left|\frac{ax_1+by_1+c}{\sqrt{a^2+b^2}}\right|$$

లంబదూరం $(d)=\left|\dfrac{5(-2)-2(-3)+4}{\sqrt{(5)^2+(-2)^2}}\right| = \dfrac{-10+6+4}{\sqrt{25+4}}$

$\therefore\ d=0.$

4. $3x+4y-3=0,\quad 6x+8y-1=0$ సమాంతర రేఖల మధ్యదూరం కనుక్కోండి.

సాధన: $3x+4y-3=0$ ..... (1) $\quad 6x+8y-1=0$ ..... (2)

$2\times(1)\Rightarrow 6x+8y-6=0$ ..... (3)

(2), (3) సమాంతర రేఖల మధ్యదూరం $=\left|\dfrac{-6-(-1)}{\sqrt{(6)^2+(8)^2}}\right|$

$$=\frac{-6+1}{\sqrt{36+64}}=\left|\frac{-5}{\sqrt{100}}\right|=\left|\frac{-5}{10}\right|=\left|\frac{-1}{2}\right|$$

$\therefore\ d=\dfrac{1}{2}$

5. $ax+by+c=0$ రేఖకు $P(x_1, y_1)$ నుంచి లంబపాదం $Q(h, k)$ అయితే

$(h-x_1):a=(k-y_1):b=-(ax_1+by_1+c):(a^2+b^2)$

సాధన: $L \equiv ax+by+c=0,\quad m=\dfrac{-a}{b}$



PQ వాలు $=\dfrac{k-y_1}{h-x_1}$

$L \perp PQ \Leftrightarrow m_1m_2=-1$

$$\left(\frac{-a}{b}\right)\left(\frac{k-y_1}{h-x_1}\right)=-1$$

$$\frac{k-y_1}{h-x_1}=\frac{b}{a}\Rightarrow\frac{k-y_1}{b}=\frac{h-x_1}{a}$$

$\dfrac{h-x_1}{a}=\dfrac{k-y_1}{b}=\lambda$ అనుకొనుము.

$\dfrac{h-x_1}{a}=\lambda$ $\qquad$ $\dfrac{k-y_1}{b}=\lambda$

$h-x_1=a\lambda$ $\qquad$ $k-y_1=b\lambda$

$h=x_1+a\lambda$ $\qquad$ $k=y_1+b\lambda$

కాని Q బిందువు L = 0 పై ఉంది.

$$a(x_1+a\lambda)+b(y_1+b\lambda)+c=0$$

$$ax_1+a^2\lambda+by_1+b^2\lambda+c=0$$

$$(a^2+b^2)\lambda=-ax_1-by_1+c$$

$$\therefore\ \frac{h-x_1}{a}=\frac{k-y_1}{b}=\frac{-(ax_1+by_1-c)}{a^2+b^2}$$

6. (–1, 3) నుంచి $5x-y-18=0$ సరళరేఖ మీదికి లంబపాదం కనుక్కోండి.

సాధన: (–1, 3) నుంచి $5x-y-18=0$ సరళరేఖ మీదికి లంబపాదం Q(h, k) అనుకొనుము.

$$\frac{h-x_1}{a}=\frac{k-y_1}{b}=\frac{-(ax_1+by_1-c)}{a^2+b^2}$$

$$\frac{h-(-1)}{5}=\frac{k-3}{1}=\frac{-(-5-3-18)}{(5)^2+(1)^2}$$

$$\frac{h+1}{5}=\frac{k-3}{-1}=\frac{26}{25+1}$$

$$\frac{h+1}{5}=\frac{k-3}{-1}=\frac{26}{26}=1$$

$\dfrac{h+1}{5}=1$ $\qquad$ $\dfrac{k-3}{-1}=1$

$h+1=5$ $\qquad$ $k-3=-1$

$h=5-1$ $\qquad$ $k=-1+3$

$h=4$ $\qquad$ $k=2$

$\therefore\ (h, k)=(4, 2)$

7. సరళరేఖ $ax+by+c=0$ దృష్ట్యా P(x_1, y_1) ప్రతిబింబం Q(h, k) అయితే

$(h-x_1):a=(k-y_1):b=-2(ax_1+by_1+c):(a^2+b^2)$

సాధన: $L\equiv ax+by+c=0$ దృష్ట్యా బిందువు P(x_1, y_1) ప్రతిబింబం Q(h, k) అనుకొనుము.



L = 0 వాలు $(m_1) = \dfrac{-a}{b}$

PQ వాలు $(m_2) = \dfrac{k - y_1}{h - x_1}$

$\text{PQ} \perp \text{L} \Leftrightarrow m_1 m_2 = -1$

$$\left(\frac{-a}{b}\right)\left(\frac{k-y_1}{h-x_1}\right) = -1$$

$$\frac{k-y_1}{h-x_1} = \frac{b}{a} \Rightarrow \frac{k-y_1}{b} = \frac{h-x_1}{a}$$

$\dfrac{h-x_1}{a} = \dfrac{k-y_1}{b} = \lambda$ అనుకొనుము. ....(1)

$\dfrac{h-x_1}{a} = \lambda \qquad \dfrac{k-y_1}{b} = \lambda$

$h - x_1 = a\lambda \qquad k - y_1 = b\lambda$

$h = x_1 + a\lambda \qquad k = y_1 + b\lambda$ ....(2)

P, Q ల మధ్యబిందువు M కనుక

$$\text{M} = \left(\frac{x_1+h}{2}, \frac{y_1+k}{2}\right)$$

ఇది L పై ఉంది.

$$a\left(\frac{x_1+h}{2}\right) + b\left(\frac{y_1+k}{2}\right) + c = 0$$

$$\frac{ax_1 + ah + by_1 + bk + 2c}{2} = 0$$

$$ax_1 + a(x_1 + a\lambda) + by_1 + b(y_1 + b\lambda) + 2c = 0$$

$$ax_1 + ax_1 + a^2\lambda + by_1 + by_1 + b^2\lambda + 2c = 0$$

$$\lambda(a^2 + b^2) = -2ax_1 - 2by_1 - 2c$$

$$\therefore \ \lambda = \frac{-2(ax_1 + by_1 - c)}{a^2 + b^2}$$

(1) నుండి

$$\frac{h-x_1}{a} = \frac{k-y_1}{b} = \frac{-2(ax_1 + by_1 - c)}{a^2 + b^2}$$

8. $2x - 3y + 5 = 0$ దృష్ట్యా $(1, -2)$ ప్రతిబింబాన్ని కనుక్కోండి.

సాధన: $2x - 3y + 5 = 0$ దృష్ట్యా బిందువు $(1, -2)$ ప్రతిబింబం (h, k) అనుకొనుము.

$$\frac{h-1}{2} = \frac{k+2}{-3} = \frac{-2(2(1)-3(-2)+5)}{(2)^2+(-3)^2}$$

$$\frac{h-1}{2} = \frac{k+2}{-3} = \frac{-2(2+6+5)}{4+9} = \frac{-2(13)}{13} = -2$$

$\frac{h-1}{2} = -2$ $\qquad$ $\frac{k+2}{-3} = -2$

$h - 1 = -4$ $\qquad$ $k + 2 = 6$

$h = -3$ $\qquad$ $k = 4$

$\therefore\ (h, k) = (-3, 4)$

9. $(-3, 2)$ బిందువు గుండా పోతూ $3x - y + 4 = 0$ రేఖతో 45^o కోణాన్ని చేసే రేఖల సమీకరణాలు కనుక్కోండి.

సాధన: $P(-3, 2)$, $L \equiv 3x - y + 4 = 0$, $\theta = 45^o$

P ద్వారా పోవు రేఖ వాలు m అనుకొనుము.

$y - 2 = m(x + 3)$ $\qquad$ .....(*)

$y - 2 = mx + 3m$

$mx - y + (2 + 3m) = 0$ .....(1)

దత్తాంశం ప్రకారం $L = 0$, (1) ల మధ్య కోణం 45^o

$$\cos 45^o = \frac{3(m)+(-1)(-1)}{\sqrt{\left((3)^2+(-1)^2(m^2+(-1)^2\right)}} \Rightarrow \frac{1}{\sqrt{2}} = \frac{3m+1}{\sqrt{(9+1)(m^2+1)}}$$

ఇరువైపులా వర్గం చేయగా

$$\frac{1}{2} = \frac{9m^2+1+6m}{10(m^2+1)}$$

$10(m^2+1) = 2(9m^2+1+6m)$

$10m^2+10 = 18m^2+2+12m$

$8m^2+10m-8 = 0$

$2m^2+3m-2 = 0$

$2m^2+4m-1m-2 = 0$

$2m(m+2)-1(m+2) = 0$

$(m+2)((2m-1) = 0$

$m + 2 = 0$ $\quad$ లేదా $\quad$ $2m - 1 = 0$

$m = -2$ $\quad$ లేదా $\quad$ $m = \frac{1}{2}$

Case (i):

$m = -2$ అయితే (*) నుండి

$y - 2 = -2(x+3)$

$y - 2 = -2x - 6$

$2x + y + 4 = 0$

Case (ii):

$m = \dfrac{1}{2}$ అయితే (*) నుండి

$y - 2 = \dfrac{1}{2}(x+3)$

$2y - 4 = x + 3$

$x - 2y + 7 = 0$

$\therefore$ కావలసిన సరళ రేఖా సమీకరణాలు $2x + 4y + 4 = 0,\ x - 2y + 7 = 0$

10. $x + y - 4 = 0,\ 2x + y - 6 = 0,\ 5x + 3y - 15 = 0$ రేఖలు భుజాలుగా గల త్రిభుజం కోణాలు కనుక్కోండి.

సాధన: $L_1 \equiv x + y - 4 = 0$

$L_2 \equiv 2x + y - 6 = 0$

$L_3 \equiv 5x + 3y - 15 = 0$



$$\cos A = \frac{1(2)+1(1)}{\sqrt{(1^2+1^2)(2^2+1^2)}} = \frac{2+1}{\sqrt{(1+1)(4+1)}} = \frac{3}{\sqrt{10}}$$

$$A = \cos^{-1}\left(\frac{3}{\sqrt{10}}\right)$$

$$\cos B = \frac{2(5)+1(3)}{\sqrt{(2^2+1^2)(5^2+3^2)}} = \frac{10+3}{\sqrt{(4+1)(25+9)}} = \frac{13}{\sqrt{170}}$$

$$B = \cos^{-1}\left(\frac{13}{\sqrt{170}}\right)$$

$$\cos C = \frac{5(1)+3(1)}{\sqrt{(5^2+3^2)(1^2+1^2)}} = \frac{5+3}{\sqrt{(25+9)(1+1)}} = \frac{8}{\sqrt{68}} = \frac{8}{2\sqrt{17}} = \frac{4}{\sqrt{17}}$$

$$C = \cos^{-1}\left(\frac{4}{\sqrt{17}}\right)$$

11. $3x + 2y + 4 = 0,\ 2x + y = 1$ సరళరేఖల ఖండనబిందువు గుండా పోతూ $(2, -1)$ నుంచి 2 యూనిట్ల దూరంలో గల సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: $L_1 \equiv 3x + 2y + 4 = 0,\quad L_2 \equiv 2x + y = 1,\ A = (2, `1),\quad d = 2$

L_1, L_2 ల ఖండన బిందువు కొరకు $2L_1 - 3L_2$



$6x + 4y + 8 = 0$

$\underline{6x + 15y - 3 = 0}$

$-11y + 11 = 0 \Rightarrow 11y = 11 \Rightarrow y = 1$

L_1 నుండి $3x + 2(1) + 4 = 0 \Rightarrow 3x = -6 \Rightarrow x = -2$

P(2, –1)

P గుండా పోవు సరళరేఖ వాలు m అనుకొనుము.

$y - 1 = m(x + 2)$ ....(*)

$y - 1 = mx + 2m$

$mx - y + (1+2m) = 0$ ....(1)

A నుండి (1) కి లంబదూరం = 2

$$\left|\frac{m(2)-(-1)+1+2m}{\sqrt{m^2+(-1)^2}}\right| = 2$$

$$\frac{2m+1+1+2m}{\sqrt{m^2+1}} = 2 \Rightarrow \frac{4m+2}{\sqrt{1+m^2}} = 2$$

$$2(2m+1) = 2\sqrt{1+m^2} \Rightarrow 2m+1 = \sqrt{1+m^2}$$

ఇరువైపులా వర్గం చేయగా

$$4m^2 + 1 + 4m = 1 + m^2$$

$$3m^2 + 4m = 0$$

$$m(3m+4) = 0$$

$m = 0$ లేదా $m = \frac{-4}{3}$

Case (i): $m = 0$ అయితే (*) నుండి

$$y - 1 = 0(x+3)$$

$$y = 1$$

Case (ii): $m = \frac{-4}{3}$ అయితే (*) నుండి

$$y - 1 = -\frac{4}{3}(x+2)$$

$$3y - 3 = -4x - 8$$

$$4x + 3y + 5 = 0$$

$\therefore$ కావలసిన సరళ రేఖా సమీకరణాలు $y = 1,\ 4x + 3y + 5 = 0$.

12. $3x + 4y + 6 = 0$ రేఖకు లంబంగా వుంటూ X-అక్షం మీద అంతరఖండం చేసే సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: $L_1 \equiv 3x + 4y + 6 = 0$, X-అంతరఖండం $= -4$

L = 0 కి లంబంగా ఉండు ఏదైనా సరళరేఖ

$4x - 3y + k = 0$ .....(*)

$4x - 3y = -k = 0$

$$\frac{4x}{(-k)} - \frac{3y}{(-k)} = \frac{-k}{(-k)}$$

$$\frac{x}{\left(\frac{-k}{4}\right)} - \frac{y}{\left(\frac{-k}{3}\right)} = 1 \quad .....(1)$$

(1) యొక్క X-అంతరఖండం $= \frac{-k}{4}$

దత్తాంశం ప్రకారం $\frac{-k}{4} = -4 \Rightarrow k = 16$

$\therefore$ కావలసి సరళరేఖ సమీకరణం $4x - 3y + 16 = 0$

అభ్యాసం 3e

గమనిక:

1. ఒక త్రిభుజం మధ్యగత రేఖలు అనుషక్తాలు.
2. ఒక త్రిభుజం ఉన్నతులు అనుషక్తాలు. ఉన్నతుల అనుషక్త బిందువు లంబకేంద్రం.
3. ఒక త్రిభుజం కోణాల అంతర సమద్విఖండన రేఖలు అనుషక్తాలు. ఈ రేఖల అనుషక్త బిందువు అంతరకేంద్రం.
4. ఒక త్రిభుజం భుజాల లంబసమద్విఖండన రేఖలు అనుషక్తాలు. ఈ రేఖల అనుషక్త బిందువును పరికేంద్రం అంటారు.

ప్రశ్నలు

1. మూలబిందువు గుండాను, $2x - y + 5 = 0$, $x + y + 1 = 0$ సరళరేఖల ఖండన బిందువు గుండాను పోయే సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: $O(0, 0)$, $L_1 \equiv 2x - y + 5 = 0$, $L_2 \equiv x + y + 1 = 0$

$L_1 + L_2$ చేయగా

$$\begin{array}{r} 2x - y + 5 = 0 \\ \underline{x + y + 1 = 0} \\ 3x + 6 = 0 \Rightarrow 3x = -6 \Rightarrow x = -2 \end{array}$$

L_1 నుండి $2(-2) - y + 5 = 0 \Rightarrow 1 - y = 0 \Rightarrow y = 1$

L_1, L_2 ల ఖండన బిందువు $A(-2, 1)$

$\therefore$ కావలసిన సరళరేఖ O, A ద్వారా పోతుంది.

$$y-0=\left(\frac{1-0}{-2-0}\right)(x-0)$$

$$-2(y)=1(x)$$

$$x+2y=0$$

2. $3x+4y=7$ రేఖకు సమాంతరంగా ఉంటూ $x-2y-3=0, x+3y-6=0$ సరళరేఖల ఖండన బిందువు గుండా పోయే సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: $L_1 \equiv 3x+4y=7,\ L_2 \equiv x-2y-3=0,\ L_2 \equiv x+3y-6=0$

L_2, L_3 ల ఖండన బిందువు కొరకు L_2-L_3 చేయగా

$$\begin{array}{l} x-2y-3=0 \\ \underline{x+3y-6=0} \\ -\quad -\quad + \\ \quad -5y+3=0 \\ \Rightarrow 5y=3 \Rightarrow y=\dfrac{3}{5} \end{array}$$

L_2 నుండి $\quad x-2(\frac{3}{5})-3=0$

$$x=\frac{6}{5}+3=\frac{6+15}{5}=\frac{21}{5}$$

ఖండన బిందువు $A=\left(\frac{21}{5},\frac{3}{5}\right)$

$L_1 \equiv 3x+4y=7$ కి సమాంతరంగా ఉండే ఏదైనా సరళరేఖ $3x+4y+k=0$ రూపంలో ఉంటుంది.

కాని ఇది A గుండా పోతుంది.

$$3\left(\frac{21}{5}\right)+4\left(\frac{3}{5}\right)+k=0$$

$$k+\frac{63+12}{5}=0 \Rightarrow k=\frac{-75}{5}=-15$$

$\therefore$ కావలసిన సరళరేఖ సమీకరణం $3x+4y-15=0$

3. నిరూపక అక్షాలతో శూన్యేతర సమాన అంతరఖండాలు చేస్తూ $2x-5y+1=0, x-3y-4=0$ సరళరేఖల ఖండన బిందువు గుండా పోయే సరళరేఖ సమీకరణం కనుక్కోండి.

సాధన: $L_1 \equiv 2x-5y+1=0,\ L_2 \equiv x-3y-4=0$

L_1, L_2 ల ఖండన బిందువు కొరకు L_1-2L_2 చేయగా

$$\begin{array}{l} 2x-5y+1=0 \\ \underline{2x-6y-8=0} \\ -\quad +\quad + \\ \qquad y+9=0 \Rightarrow y=-9 \end{array}$$

L_1 నుండి $2x - 5(-9) + 1 = 0$

$2x - 45 + 1 = 0$

$2x = -46$

$x = -23$

$A = (-23, -9)$

శూన్యేతర సమాన అంతరఖండాలు అనగా $a = b$

అంతరఖండ రూపంలో సరళరేఖ సమీకరణం

$$\frac{x}{a} + \frac{y}{b} = 1 \Rightarrow \frac{x}{a} + \frac{y}{a} = 1 \quad (\because a = b)$$

కాని ఇది A గుండా పోతుంది.

$-23 - 9 = a$

$-32 = a$

$\therefore$ కావలసిన సరళరేఖ సమీకరణ $x + y = -32 \Rightarrow x + y + 32 = 0.$

4. $3x + 2y + 4 = 0$, $2x + 5y - 1 = 0$ రేఖల ఖండన బిందువు నుండి $7x + 24y - 15 = 0$ సరళరేఖకు గల లంబదూరం కనుక్కోండి.

సాధన: $L_1 \equiv 3x + 2y + 4 = 0$, $L_2 \equiv 2x + 5y - 1 = 0$, $L_2 \equiv 7x + 24y - 15 = 0$

L_1, L_2 ల ఖండన బిందువు A కొరకు

$$\frac{x}{2(-) - 5(4)} = \frac{y}{4(2) - (-1)(3)} = \frac{1}{3(5) - 2(2)}$$

$$\frac{x}{-2 - 20} = \frac{y}{8 + 3} = \frac{1}{15 - 4}$$

$$\frac{x}{-22} = \frac{y}{11} = \frac{1}{11}$$

$A = (-2, 1)$

A నుండి $L_3 = 0$ కి లంబదూరం

$$d = \left| \frac{ax_1 + by_1 + c}{\sqrt{a^2 + b^2}} \right|$$

$$= \left| \frac{7(-2) + 24(1) - 15}{\sqrt{(7)^2 + (24)^2}} \right| = \left| \frac{-14 + 24 - 15}{\sqrt{49 + 576}} \right|$$

$$= \left| \frac{-5}{\sqrt{625}} \right| = \frac{5}{25}$$

$$\therefore d = \frac{1}{5}$$

5. ఒక సమబాహు త్రిభుజం భూమి $x + y - 2 = 0$, ఎదుటి శీర్షం (2, −1) అయితే మిగిలిన భుజాల సమీకరణాలు కనుక్కోండి.

సాధన: $L \equiv x + y - 2 = 0$, A(2, −1)

A ద్వారా పోవు రేఖ వాలు m అనుకొనుము.

A ద్వారా పోతూ L = 0 ని B వద్ద ఖండించు రేఖ సమీకరణం

$y + 1 = m(x - 2)$ ....(*)

$y + 1 = mx - 2m$

$mx - y - (1 + 2m) = 0$ ....(1)

L = 0, (1) మధ్యకోణం 60º (∵ ABC సమబాహు త్రిభుజం)

$$\cos 60^{\circ} = \frac{1(m)+1(-1)}{\sqrt{((1)^2+(1)^2)(m^2+(-1)^2)}}$$

$$\frac{1}{2} = \frac{m-1}{\sqrt{(1+1)(1+m^2)}}$$

$$\frac{x}{-2-20} = \frac{y}{8+3} = \frac{1}{15-4}$$

ఇరువైపులా వర్గం చేయగా

$$\frac{1}{4} = \frac{m^2+1-2m}{2(1+m^2)}$$

$$(1+m^2) = 2m^2 + 2 - 4m$$

$$2m^2 + 2 - 4m - 1 - m^2 = 0$$

$$m^2 - 4m + 1 = 0$$

$$m = \frac{-(-4) \pm \sqrt{(-4)^2 - 4(1)(1)}}{2(1)}$$

$$= \frac{4 \pm \sqrt{16-4}}{2} = \frac{4 \pm \sqrt{12}}{2}$$

$$= \frac{4 \pm 2\sqrt{3}}{2} = \frac{2(2 \pm \sqrt{3})}{2}$$

$$m = 2 \pm \sqrt{3}$$

∴ కావలసిన సరళరేఖ సమీకరణం (*) నుండి $y + 1 = (2 \pm \sqrt{3})(x - 2)$.

6. $(1, \sqrt{3})$, (2, 0), (0, 0) శీర్షాలు గల త్రిభుజం అంతరకేంద్రం కనుక్కోండి.

సాధన: A(0, 0), B(2, 0), C$(1, \sqrt{3})$



$$c = AB = \sqrt{(2-0)^2 + (0-0)^2} = \sqrt{4} = 2$$

$$b = AC = \sqrt{(1-0)^2 + (\sqrt{3}-0)^2} = \sqrt{1+3} = 2$$

$$a = BC = \sqrt{(1-2)^2 + (\sqrt{3}-0)^2} = \sqrt{1+3} = 2$$

త్రిభుజ అంతరకేంద్రం $\quad I = \left(\dfrac{ax_1 + bx_2 + cx_3}{a+b+c}, \dfrac{ay_1 + by_2 + cy_3}{a+b+c}\right)$

$$I = \left(\frac{2(0)+2(2)+2(1)}{2+2+2}, \frac{2(0)+2(0)+2(\sqrt{3})}{2+2+2}\right)$$

$$= \left(\frac{0+4+2}{6}, \frac{0+0+2\sqrt{3}}{6}\right)$$

$$= \left(\frac{6}{6}, \frac{2\sqrt{3}}{6}\right) \quad = \left(1, \frac{\sqrt{3}}{3}\right)$$

$$\therefore\ I = \left(1, \frac{1}{\sqrt{3}}\right)$$

7. (–5, –7), (13, 2), (–5, 6) శీర్షాలు గల త్రిభుజం లంబకేంద్రం కనుక్కోండి.

సాధన: A(–5, –7), B(13, 2), C(–5, 6)



BC వాలు $= \dfrac{6-2}{-15-13} = \dfrac{4}{-18} = \dfrac{-2}{9}$

A నుంచి BC కి గీసిన ఉన్నతిని (లంబరేఖను) AD అని,

B నుంచి AC కి గీసిన ఉన్నతిని BE అనీ అనుకొనుము.

$AD \perp BC$

AD వాలు $= \dfrac{-1}{m} = \dfrac{-1}{\left(\dfrac{-2}{9}\right)} = \dfrac{9}{2}$

A ద్వారా పోతూ వాలు $\dfrac{9}{2}$ గా గల AD సమీకరణం

$$y + 7 = \frac{9}{2}(x+5)$$

$$2y + 14 = 9x + 45$$

$$9x - 2y + 31 = 0 \qquad .....(1)$$

